కర్నూలు | నంద్యాల
వార్త
11 మే , 2023 గురువారం పేజీలు 4

డిఐజి ఎస్పీలు పోలీసు స్టేషన్‌ల తనిఖీలు

: కర్నూలు రేంజ్ డిఐజి యస్ సెంథిల్ కుమార్..
: కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్..

కర్నూలు క్రైమ్,మే,10,ప్రభాతవార్త ; కర్నూలు నగరంలోని దీశ పోలీసు స్టేషన్ కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కర్నూలు 3వ పట్టణ పోలీసు స్టేషన్ లను కర్నూలు రేంజ్ డిఐజి యస్ సెంథిల్ కుమార్ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులను పరిశీలించారు. ముందుగా పోలీసు గార్డు సిబ్బంది కర్నూలు రేంజ్ డిఐజి కి గౌరవందనం ఆనందయకం అన్నారు. డిఐజి డిఎస్పీకి పలు సూచనలు చేశారు. అనంతరం దర్యాప్తులు పెండింగ్ కేసుల పురోగతి పై వివరాలను ఆరా తీసి క్రైమ్ రిప్యూ చేశారు. సీజ్ చేసిన వాహనాలు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నూతన పోలీసు స్టేషన్ నిర్మాణానికి ప్రతిప్రాదనలు సిద్దం చేయాలన్నారు. మహిళా సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని డిఐజి సూచించారు. పెరుగుతున్నా ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్ లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయి ంచలన్నారు. ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రత పై సందేశాలు మరియు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్ లలో బాడి ఓన్ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. ఎండలో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఐజి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ డిఎస్పీ నాగభూషణం ఉన్నారు.

ఎత్తిపోతల పథకం తెస్తాం

: నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తున్నమాజీ సర్పంచ్

మిడుతూరు, మే10, ప్రభాతవార్త ; మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించేందుకు ప్రణాళిక తయారు చేసింది తెలుగుదేశం పార్టీ హయాంలోనేనని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం తీసుకొస్తామని టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ అల్లూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మిడుతూరు మండలం దేవనూరు గ్రామ మాజీ సర్పంచ్ నాగేంద్రుడు నారా లోకేష్‌ను కలిసి మండలంలో మల్లికార్జున రిజర్వాయర్ పేరిట ఒక రిజర్వాయర్ నిర్మాణం జరగబో తున్నట్లు తెలిసిందని, రిజర్వాయర్ వల్ల తమ ప్రాంతంలో పొలాలన్నీ ముంపుకు గురికావడమేగాకుండా, గ్రామాలు కూడా నీటి ముంపుకు గురవుతాయని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతామని, ఈ సమస్యపై స్పందించాలంటూ నారా లోకేష్‌కు వినతి పత్రం అందించారు. ఇందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ మిడుతూరు మండలానికి హంద్రీనీవా కాలువ ద్వారా ఎత్తిపోతల పథకం సాధించి తీరుతామని, ఎవరూ ఎలంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని నారా లోకేష్ బదులిచ్చారు.

అడుగు అడుగునా.. నారా లోకేష్‌కు జన నిరాజనం..!

నందికొట్కూరు,మే 10,ప్రభాతవార్త: అదే గ్రామంలో ఓ వివాహం జరుగుతున్న ఇంటి ముందు నుండి వెళుతున్న నూతన దంపతులను పలుకరించి ఆశీర్వదించారు. యువగళం పాదయాత్ర 95వ రోజుకు 1200 కి.మీ. కావడంతో అల్లూరులో శిలాపలకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఎన్.ఎస్.ఫంక్షన్ హాలు వద్ద జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, అబద్దాలకు మానవ రూపం జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన ఎద్దేవ చేశారు. తాను పేదవాడినని నిత్యం చెప్పుకునే ఇడుపులపాయ, బెంగుళూరు, హైదరాభాద్‌లో ప్యాలెస్‌లు ఎలా వచ్చాయని అతి త్వరలో విశాఖలో ఒక ప్యాలెస్ కట్టేందుకు సిద్దం అయ్యారని దేశంలో అత్యంత ధనికుడు జగన్ అన్నారు. గతంలో మేము చేపట్టిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చారని, ఎస్సీ కార్పో రేషన్లు, బీసీ కార్పో రేషన్లు పెట్టి వాటికి ఎలాంటి నిధులు లేకుండా చేశారని ఆయన విమర్శించారు. ఉద్యోగస్తులకు పి.ఆర్.సి. రద్దు చేస్తామని నమ్మించి మోసం చేశారని, పోలీసులకు సైతం టి.ఏ.డి.ఏలు ఇవ్వడంలేదన్నారు. ఇవ్వని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారిస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక అల్లాడి పోతున్నారని, వారికి నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీలు ఇవ్వడంలేదని, పరిశ్రమలు తెస్తానని ఉన్నవాటిని కూడా పక్క రాష్ట్రాలకు పోయేలా చేశారన్నారు. రాష్ట్ర ప్రజలపై పన్నులు, విధ్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాన్ని మోపాడని, పాదయాత్రలో మద్యపాన నిషేదం చేస్తానని ఇప్పుడు ఇంటిఇంటికి బెల్టుషాపులు పెట్టి అమ్మిస్తూ లక్షల కోట్లు అక్రమంగా సంపాధిస్తూన్నాడన్నారు. 2024 అధికారం చేపట్టగానే పరిశ్రమలు తేవడమే కాకుండ, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారిస్తామని, అలాగే పన్నులను, ధరలను తగ్గి స్తామని ప్రజలు తెలుగు దేశం పార్టీని బలపరచా లన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎవరికి భయపడవద్దని మేము అండగా ఉంటామని, నా మీదనే 30 కేసలు పెట్టారని, దళితులపై దాడులు అధికమ య్యాని, ఎం.ఎల్.సి. అనంతబాబు తన కారు డ్రైవర్ సుబ్రమణ్యంను దారుణంగా చంపి ఇంటికే పంపారని, దళితులకు, బీసిలకు రాష్ట్రంలో రక్షణ లేదని, మేము అధికారం చేపట్టగానే రక్షణ కల్పిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసి జనార్ధనరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో 95వ రోజు నందికొట్కూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌కు టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మేల్యే గౌరు చరితారెడ్డి, ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్తానిక ఎస్సీలతో, మరియు ముస్లీంలతో సమావేశం నిర్వహించారు. కోనేటమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద సర్పంచులు లోకేష్‌ను కలిసి తమకు బిల్లులు రావడంలేదని, మా పరిస్థితి దారుణంగా ఉందని వినతి పత్రం అందజేశారు. అల్లూరు గ్రామంలో గొల్ల సామాజిక వర్గానికి చెందిన వారు కమ్మడి కప్పి సన్మానించారు. దారిలో కనపడిన 90 ఏళ్ళ వృద్దురాలు వద్దకు వెళ్ళి లోకేష్ ఆమెను ఆప్యాయంగా పలుకరించగా నీవు చల్లగా ఉండు నాయనా అంటు ఆమె దీవించారు.

'రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి ..'

పెట్నికోట(కొలిమిగుండ్ల), మే 10, ప్రభాతవార్త మండలంలోని పెట్నికోట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెట్నికోట గ్రామానికి చెందిన కుమ్మెత శేఖరరెడ్డి(54) మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మెత శేఖరరెడ్డి పని నిమిత్తం ట్రాక్టర్లో గోర్విమానుపల్లె వైపు వెళుతుండగా ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కనే పైప్‌లైన్ కోసం తీసిన కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో ట్రాక్టర్ నుండి ఎగిరి పడిన శేఖరరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో చికిత్స నిమిత్తం 108వాహనంలో తరలిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. దీంతో పెట్నికోటలో తీవ్ర విషాదం నెలకొంది. కొలిమిగుండ్ల ఎస్ రమేష్‌రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పిడియాక్టు నమోదు

- కడప జైలుకు తరలింపు : జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైం, మే 10, ప్రభాతవార్త: నిరంతరం నేరాలకు పాల్పడుతూ భయ భ్రాంతులకు గురిచేస్తున్న షిండే చంద్రకుమార్ ఉరఫ్ మరాటి చంద్ర (24)పై పిడియాక్టు నమోదుచేసి కడప జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చంద్ర నంద్యాల, కర్నూలు, కడప జిల్లాల ప్రాంతాల్లో అనుచరులతో కలిసి హత్యలు, దొంగతనాలు, దోపిడీలు, దౌర్జన్యాలు వంటి నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను బెదిరిస్తు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. రౌడీగా తిరుగుతూ వివిధ నేరాల్లో 21 క్రిమినల్ కేసులు చంద్రపై ఉన్నాయని గతంలో అనేక పర్యాయాలు క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినప్పటికి ఇతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపగా పిడియాక్టు నమోదుచేయాలని జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీచేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈమేరకు బుధవారం చంద్రను అదుపులోకి తీసుకొని కడప జైలుకు తరలించినట్లు ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు.

రిజిస్ట్రేషన్లలో అక్రమార్జన..!

: ఉమ్మడి జిల్లాలో చాలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై విమర్శలు
: తాజాగా ఆడిట్ విభాగంలో ఏసీబీ కేసు 2లో
: అంతా సహజమే అన్నచందంగా ఉన్నతాధికారులు

ప్రోహిబిటేడ్ ల్యాండ్స్ రిజిష్ట్రేషన్ చేయని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయా.. ? వక్ఫ్‌బోర్డు స్థలాల డాక్యుమెంట్లు రిజిస్టర్ చేయని ఆఫీసులున్నాయా.. ? ప్రైవేటు ఉద్యోగులతో పనులు చేయించని అధికారులున్నారా..? నాయకుల మాట కాదని నిక్కచ్చిగా పని చేసే సబ్ రిజిస్ట్రార్‌లు ఉన్నారా.. ? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పి ఆ శాఖ పరువు చులకన చేయడం చాలా మందికి ఇష్టం లేదు. అందుకే అన్ని తెలిసినా చాలా మంది ఏమి తెలియనట్లే ముందుకు సాగుతారు. కాని కొందరు అధికారుల పనితీరు, ప్రవర్తన కారణంగా ఇలాంటి వ్యవహారాలు అప్పుడప్పుడు తెరపైకి వస్తుంటాయి. ప్రతి నిత్యం నిఘా విభాగాలు నిఘా పెట్టి ఎవరిని పట్టుకుని అరెస్ట్ చేయిద్దామా అనేటువంటి డిపార్టుమెంటులో కొందరు ఉన్నతాధికారులు ప్రజలను రెచ్చగొట్టి మరీ తమ శాఖ పరిస్థితిపై చర్చ జరిగేలా చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే కొన్ని ప్రాంతాలలోని కార్యాలయాలకు ఉన్న అవినీతి పేరుతో ఆ కార్యాలయాలలో పని చేసేందుకు కొందరు అధికారులు అయిష్టత చూపుతున్నారు. అదీ రిజిస్ట్రేషన్ శాఖ పరిస్థితి.

కర్నూలు, మే 10, ప్రభాతవార్త : భూమి రిజిస్ట్రేషన్లలో అక్రమార్జన రాజ్య మేలుతోంది. అది కూడా పదో పరక అన్న చందంలో కాకుండా వేలు లక్షలు అన్న చందంగా సాగుతోంది. కర్నూలు ఉమ్మడి జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో ల్యాండ్ మాఫియా రాజ్యమేలుతోంది. ల్యాండ్ మాఫియా చేసే అక్రమాలకు కొమ్ముకాసే కొందరు అధికారులు పెద్దపెద్ద మొత్తాలలో లంచాలకు అలవాటు పడ్డారు. అదే మొత్తాలను పేద సాధ జనాల నుంచి కూడా దండుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాలంటేనే సగటు మానవుడు జడుసుకుంటున్నాడు. ఇలాంటి వ్యవహారాన్ని కంట్రోల్ చేసేందుకు రాష్ట్ర ప్రబుత్వం ఎన్నో రకాల కొత్త విధానా లను ప్రవేశపెట్టింది. అయినా అధికారులు మాత్రం మారకపోవడంతో ప్రభుత్వ విధానాలు పనిచేయడం లేదు. డాక్యుమెంట్ ఎవరికి వారే తయారు చేసుకోవడం. సమీప సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం లాంటి విధానాలు వచ్చినా కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయంకు వెళ్ళక తప్పడం లేదు. అక్కడి అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఈ విషయాలపై జిల్లా పర్యవేక్షణ అధికారులు ఇదంతా సహజమే అనే చందంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. కర్నూలు ఉమ్మడి జిల్లాలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమాలు జరుగుతున్నాయన్న విషయం ఇప్పటిది కాదు చాలా పాత విషయం. చాలా పర్యాయాలు ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచాలు తీసుకున్న సబ్ రిజిస్టర్ లతోపాటు ఇతర ఉద్యోగులను సైతం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న దాఖ లాలు ఉన్నాయి. తాజాగా రిజిస్ట్రేషన్ జిల్లా ఆడిట్ విభాగంలో ఒక ఉద్యోగిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నారు. ఇదంతా అందరికీ తెలిసిన విషయమే. అయితే ఇందులో అసలు చీకటి కోణం మరొకటుంది. అదే ల్యాండ్ మాఫియా తో టై అప్ కావడం. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చాలామంది రాత్రికి రాత్రే కోట్లకు పడగలెత్తిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. అంటే భూమిపై పెట్టుబడి, భూమి అమ్మకం, కొనుగోలు వ్యాపారంకు చాలా డిమాండ్ ఉంది. అదేవిధంగా లెక్కకు మించిన లాభాలు ఉన్నాయి. దీంతో కొందరు ఎక్కడికెక్కడ ల్యాండ్ మాఫియాగా ఏర్పడి ప్రబుత్వ భూములు ఇతర...

వైద్య ఆరోగ్యశాఖపై జిల్లా కలెక్టరు సమీక్ష

- పిహెచ్‌సిలలో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలి

నంద్యాల, మే 10, ప్రభాతవార్తః జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులందరు ప్రజలకు అందుబాటులో ఉండి విలేజ్ క్లినిక్‌ల ద్వారా నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రాగిరి వెంకటరమణ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని జూమ్ కాన ్ఫరన్స్‌ద్వారా నిర్వహించారు. కంటివెలుగు కార్యక్రమాని ్న పటిష్టంగా అమలుచేయాలని, ప్రతి వైద్యాధికారి డైలీ రిపోర్టు సబ్మిట్ చేయాలని అదేశించారు. హైరిస్క్ ఉన్నటువంటి గర్భిణి స్త్రీలకు విలైనంత త్వరగా గుర్తించి ఉన్నత ఆసుపత్రులకు రెఫర్ చేయాలని అదేశించారు. సచివాలయంలోని ఆరోగ్యకార్యకర్తలు ఆరోగ్యశ్రీ ఫీడ్‌బ్యాక్ తీసుకొని మానిటర్ చేయాలని సూచించారు. సిహెచ్‌సి, ఎఎన్ఎం పిహెచ్‌సిలలో సాధారణ కాన్పులు మరిన్ని జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా ఖాళీలు ఉన్నచో ఈనెల 25 లోపల అన్ని ఖాళీలు భర్తీచేయాలని సూచించారు. పిహెచ్‌సిలోని సిబ ్బంది, వైదు ్యలు అందరు కూడ ముఖఅధారిత హాజరు నూరుశాతం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనిమియా పరీక్షల శాంపుల్స్, రిజిస్టర్‌లు రెగు ్యలర్‌గా మానిటర్ చేయాలని అదేశించారు. జిల్లాలోని కొలిమిగుండ్ల, శ్రీశైలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఎన్‌సిడి, సిడి సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డిఅండ్‌హెచ్‌ఓతో పాటు డిసిహెచ్ జప్రుల్లా, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన సాయంతో ఎదగండి ; జిల్లా కలెక్టర్

ఆదోనిటౌన్, మే10, ప్రభాతవార్త ; ప్రభుత్వం ఇచ్చిన సాయాన్ని వృథా చేయకుండా ఆ సొమ్మును ఎదుగుదల కోసం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక హనుమాన్‌నగర్‌లో ఉన్న నీలకంఠేశ్వర ధ్యాన మందిరంలో మొదట విడతలో మంజూరైన నిధులతో చేనేత మగ్గం, చేనేత పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొని చేనేత కార్మికులకు మగ్గం వేసేందుకు పరికరాలను వారి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తకొత్త ఎక్యూప్‌మెంట్స్‌తో చేనేతలకు సాయం అందించేందుకు ప్రభుత్వం మొందుకొస్తుందన్నారు. దీనిని ప్రతిఒక్క చేనేత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 120 మందికి రూ.1.30 కోట్లతో చేనేత పరికరాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఎంతమంది నేర్చుకున్న వారు, నేర్చుకోవాలనుకున్న వారికి పరికరాలు అందజేయడమేగాకుండా వారికి శిక్షణ కూడా ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేనేతలకు నేతన్న నేస్తం కింద రూ.24 వేలు, పెన్షన్ కూడా ఇస్తోందని చెప్పారు. దానిని వృథా ఖర్చు చేయకుండా ఎదుగు దల కోసం ఖర్చు పెట్టుకోవాలన్నారు. పరికరాల కోసం 10 శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేనేత లకు ఐడీ కార్డులను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే అమ్మ ఒడి, 45 సంవత్సరాల వారికి రూ.18 వేలు అందిస్తున్నారన్నారు. వాటిని ఇలాంటి అవసరాలకు వాడుకొని ఉపాధి పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజారావు, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

- జగనన్న కాలనీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పట్టణ శివారులోని ఆలూరు రహదారిలో ఉన్న జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించారు. అక్కడ జరుగుతునన పనులను, వివరాలను ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ చుట్టూ కలియతిరిగారు. త్వరితగతిన ఇళ్ల పనులను చేపట్టాలన్నారు. ప్రభుత్వం నాణ్యతతో కూడిన ఇళ్లను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సామగ్రిని అందిస్తుందని, నాసిరకం కావడానికి అవకాశం లేదన్నారు. ఈమె వెంట ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎమ్మెల్సీ మధుసూదన్ ఉన్నారు.

సమస్యలు 'జగనన్నకు చెబుదాం'

: విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన
: జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నంబరు 1902 2లో

కర్నూలు, మే 10, ప్రభాతవార్త : స్పందనకు మెరుగైన రూపమే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం అని, ప్రజలకు మరింత సులభ తరంగా ఉండేందుకు, పరిష్కారంలో జవాబుదారీ తనం పెంచేలా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం అమలు అవుతోందని జిల్లా కలెక్టర్ డా .జి.సృజన వెల్లడిం చారు.. బుధవారం కలెక్టరేట్ లో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను మరింత బాధ్య తతో పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి మంగళవారం ప్రారంభి ంచారన్నారు. ఇప్పటివరకు ప్రతి సోమవారం కలెక్టరేట్లోనూ, మండలాల్లోనూ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యలను స్వీకరించడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమాన్ని మరింత అప్గ్రేడ్ చేసి ప్రజలకు మరింత చేరువయ్యేలా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ప్రబుత్వం రూపొందించిందన్నారు. ప్రజల సమస్యలను నాలుగు విధాలుగా తెలుపుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. కలెక్టరేట్లోనూ, సచివాలయాలలో, ఆన్‌లైన్‌లో, టోల్‌ఫ్రీ నంబరు ద్వారా సమస్యను రిజిష్టర్ చేసు కోవ్వన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా 1902కి ఎవరైనా, ఎక్కడి నుంచి అయినా కాల్ చేయవచ్చని, ఫోన్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందన్నారు..

ప్రజావిజ్ఞప్తులను పరిష్కరించడమే "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

- 1902 టోల్ ఫ్రీనంబరుకు చేస్తే సమస్య పరిష్కారం

నంద్యాల, మే 10, ప్రభాతవార్తః ప్రజా విజ్ఞప్తులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రధాన లక్ష ్యమని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరు ఛాంబర్‌లో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంపై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ఈనెల 9 నుంచి జగనన్నకు చెబుదాం అనే నూతన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారన్నారు. స్పందన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రజల సంతృప్తిస్థాయి పర్యవేక్షణ కోసం జిల్లా, మండలస్థాయి పిఎంయు యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు. 1902 టోల్ ఫ్రీనంబరుకు వచ్చే ఫిర్యాదుల విషయంలో అత్యంత శ్రద్ధ చూపాలని అధికారులకు అదేశాలు ఇచ్చామన్నారు. స్పందన కార్య క్రమం ప్రత్యక్ష పర్యవేక్షణ కోసం జిల్లాకు ప్రతే ్యకంగా సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని జిల్లాలో పర్యటించి ఈకార్య క్రమం అమలుతీరు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ వినూత్న విధానం ద్వారా నాణ్యమైన సంతృప్తికరమైన పారదరశకమైన పరిష్కారం అవుతుందన్నారు. 1902 కాల్ స్వీకరణ ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్ సందేశంతో మల్టీబుల్, ఫీడ్‌బ్యాక్, అప్‌డేట్ సమాచారం, ఎప్పటికప్పుడు హెల్ప్‌డెస్కు కంట్రోల్ రూం నుంచి అందుతుందన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను రాష్ట్ర ముఖ ్యమ ంత్రి స్వీయపరిశీలనలో సిఎంఓ స్థాయి నుంచి నేరుగా సచివాలయాల ద్వారా అయా శాఖల అధికారులకు పంపబడుతుందన్నారు. గ్రామస్థాయిలో అందిన ఫిర్యాదులను మండలస్థాయిలో పరిష్కరించేందుకు ప్రతే ్యక పర్యవేక్షణ ఉండాలన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్యం, హోంశాఖ, వ్యవసాయశాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్లలో అక్రమార్జన..!

(మొదటి పేజీ తరువాయి) :

రిజిస్ట్రేషన్ జరగని స్థలాలను కబ్జా చేసి వాటికి నానా రకాలుగా డాక్యుమెంట్లు తయారుచేసి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ప్రతి పట్టణంలో ఇలాంటి రిజిస్ట్రేషన్లు చాలానే ఉన్నాయి. ఇలాంటి రిజిస్ట్రేషన్ లపై ముస్లిం మైనారిటీ సమాజం ఎన్నో పర్యాయాలు ఫిర్యాదులు చేసింది. సర్వే నెంబర్లతో సహా ఎత్తి చూపించింది. ఇక ప్రభుత్వ స్థలాలు, పోరంబోకు స్థలాలు, వంక పోరంబోకు ఇలా లెక్కలేనని స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తూనే ఉన్నారు. రిజిస్ట్రేషన్లకు ఏదో ఒక కారణం చెబుతూనే ఉన్నారు. కోర్టు ఆర్డర్ ఉందంటారు.. పెద్దల ఆస్తి అంటారు.. అనుభవం అంటారు.. రెవెన్యూ ఎన్ఓసీ ఇలా రకరకాల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయకూడని స్థలాలను కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అందుగ్గాను రియల్ ఎస్టేట్ మాఫియా కొందరు సబ్ రిజిస్ట్రార్లకు పెద్ద పెద్ద మొత్తాలలో లంచాలు ఇస్తుందని అభియోగాలు ఉన్నాయి.

ఇలాంటి విషయాలను కట్టడి చేయాల్సిన జిల్లా అధికారులు ఇదంతా సహజమే అన్న కోణంలో ఆ విషయాలను పక్కనపెట్టి ఇతర పనులలో బిజీ అయిపోయారు. తాజాగా ఇలాంటి విషయాలపై ఒక జిల్లా అధికారిని ప్రశ్నించడం జరిగింది. ఇలాంటి అక్రమాలను అరికట్టవచ్చు కదా అని అడిగితే అక్రమంగా డబ్బు తీసుకోకూడదని సదరు సబ్ రిజిస్ట్రర్లకు తెలియదా... అంటూ ఎదురు ప్రశ్నించాడు. సదరు సబ్ రిజిస్ట్రార్లే కాదు ఇతర సబార్డినేట్లు కూడా ఎవరి పని వారు చేసుకుంటే సూపర్వైజింగ్ అధికారుల అవసరమే లేదు. ఎవరి పని వారి చేయరు కాబట్టే సూపర్వైజింగ్ అధికారులు వారిని దారిలో పెట్టేందుకు ఉన్నారనే విషయం ఆయనకు గుర్తురాలేదనుకుంటా. అయితే సూపర్విజన్ పై ఆయనకున్న ఉద్దేశ్యం అర్థం చేసుకోవచ్చు. ఇక సబ్ రిజిస్టర్ల అక్రమార్జన హద్దు మీరి పోతుంది అన్న దానికి తాజాగా కోసగి సబ్ రిజిస్టర్ వ్యవహారమే ఉదాహరణగా తీసుకోవచ్చు. ఒక ఎకరం స్థలం రిజిస్ట్రేషన్ చేసేందుకు లక్ష రూపాయల లంచం అడిగాడంటూ బాధితులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును కలెక్టర్ రిజిస్ట్రేషన్ విభాగానికి తరలించి పరిష్కరించాలని సూచించారు. అయితే ఇంత అభియోగం వచ్చింది కావున రిజిస్ట్రేషన్ అధికారులు ఏం జరిగింది... ఎక్కడ జరిగింది... జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ పరువు పోయేలా అధికారి వ్యవహరించడంపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే స్పందనలో ఫిర్యాదు ఇచ్చారు కదా... 8 రోజులకు సమాధానం చెప్పాలి కదా.... అంటూ నింపాదిగా ఉన్నారు. ఎలాంటి విచారణ ప్రారంభించలేదు. లంచం అడిగిన విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదు ఇది మన రిజిస్ట్రేషన్ శాఖ పరిస్థితి. ఇదిలా ఉండగా కోసగి సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో మరో పీఠముడి పడింది. ఇప్పటికే సబ్ రిజిస్టర్ వ్యవహారంపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. స్పందనలో ఫిర్యాదు చేసిన మేరకు ఆయన సదరు రిజిస్ట్రేషన్ చేస్తారా లేదా అన్న ఆసక్తి కూడా నెలకొంది. సదరు రిజిస్ట్రేషన్ చేస్తే ఇంతకాలం లంచం కోసమే ఆపాడని స్పష్టమవుతుంది. తాను లంచం కోసం ఆపలేదు వివిధ కారణాలతో ఆపాను అని కారాణాలు చూపితే అదే సర్వే నెంబర్లో ఇతరులకు ఎలా రిజిస్ట్రేషన్ చేశావు అన్న ప్రశ్న వస్తుంది. రిజిస్ట్రేషన్ చేసిన ఒక ప్రశ్న రిజిస్ట్రేషన్ చేయకపోయినా మరో ప్రశ్న విన్పిస్తుంది. ఈ విషయంపై బాధితులతో పాటు ఇంటిలిజెన్స్, ఏసీబీ లాంటి విభాగాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. వివరణ .... తక్షణమే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవలసిన రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ విషయంపై కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ను ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. కోసగి సబ్ రిజిస్టర్ లంచం అడిగిన విషయంపై విచారించారా అన్న ప్రశ్నకు ఆయన ఇంకా విచారించలేదని, సదరు సబ్రిజిస్ట్రార్ సెలవులో ఉన్నాడని ఈరోజే వచ్చాడని చెప్పారు. మరి దీనిపై చర్యలు ఏమైనా ఉంటాయంటే స్పందన కార్యక్రమం నుంచి కోసిగి సబ్ రిజిస్ట్రార్కి కంప్లైంట్ రిఫర్ చేశారు. కావున ఆయన ఏం చర్యలు తీసుకుంటాడో చూడాలన్నారు. ఇక జిల్లాలో చాలా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఇలాంటి పరిస్థితి నడుస్తుందన్న ప్రశ్నకు సమాధానమిచ్చారు. అలా ఎక్కడైనా జరుగుతుంటే తన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. సబ్ రిజిస్ట్రార్లకు కచి05్చతంగా వ్యవహరించాలని సూచనలు ఇవ్వవచ్చు కదా అన్న ప్రశ్నకు సమాధానంగా డబ్బు తీసుకోకూడదని సబ్రిజిస్ట్రార్లకు తెలియదా అన్నారు. తాము మాత్రం అవినీతి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పలేదు.

సమస్యలు 'జగనన్నకు చెబుదాం'

(మొదటి పేజీ తరువాయి) :

ఇందుకోసం సీఎం కార్యాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశారని, ఇందులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను నియమించి, ఫిర్యాదుల పరిష్కారాన్ని ఫాలో అప్ చేయడం జరుగుతుందన్నారు.. జగనన్న చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలకు నాణ్యతకు చాలా ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.. పరిష్కారం అయిన సమస్య పై కూడా ఆడిట్ చేయడం జరుగుతుందని, ఒక వేళ లబ్ధిదారులకు సంతృప్తి గా లేకపోతే ఆ సమస్యను రీ ఓపెన్ చేసి ఆ సమస్య ను పై అధికారి వద్దకు పంపడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రూల్ ప్రకారం లేకపోతే ఏ కారణంగా చేయలేకపోతున్నాం అనే విషయాన్ని పూర్తి వివరంగా ఎండార్స్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇదే విధంగా జిల్లా, మండల, సచివాలయం స్థాయిల్లో కూడా ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి ఒక్క గ్రీవెన్స్ కు ఐడి జనరేట్ చేయడం జరుగుతుందని, దీన్ని వైయస్సార్ ఐడి (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) గా పిలువబడు తుందన్నారు. ఈ ఐడి ద్వారా వెబ్సైట్ లో గ్రీవెన్స్ ఏ అధికారి వద్ద ఉందని, ఏ స్టేటస్ లో ఉందొ ట్రాక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఈ కార్యక్రమం చాలా చేరువగా ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. సచివాలయాలు, వాలంటీర్లు ద్వారా ఈ కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తామని కలెక్టర్ వివరించారు..విలేకరుల సమావేశంలో డి ఆ ర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు..

ఈ- స్టాంపింగ్... సులభతరం.. చట్టబద్ధం..

కర్నూలు, మే 10, ప్రభాతవార్త :

అఫిడవిట్లకూ, అగ్రిమెంట్లకూ, దస్తావేజుల రిజిస్ట్రేషన్ కూ ప్రజలు సాంప్రదాయకంగా నాన్ జుడీషియల్ స్టాంపులను వాడటం పరిపాటి. నాన్ జుడీషియల్ స్టాంపులకు సమాంతరంగా స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ వారిచే ఈ స్టాంపింగ్ విధానం ఇటీవలే ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ స్టాంపింగ్ విధానంలో కూడా ప్రజలు తమకు అవసరమైన నాన్ జుడీషియల్ స్టాంపులను పొందవచ్చును. ఈ స్టాంపింగ్ ద్వారా వేయబడిన స్టాంపులు, సాధారణ నాన్ జుడీషియల్ బాండు పేపర్లతో సమమైన చలామణీ గలవి. వీటిని దస్తావేజుల రిజిస్ట్రేషన్ నిమిత్తం కూడా నిరభ్యంతరంగా వాడుకోవచ్చునని రిజిస్ట్రేషన్ స్టాంప్స్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, పి.జి.ఎస్. కళ్యాణి తెలిపారు. ఈ-స్టాంపింగ్ ద్వారా స్టాంపుల అమ్మకం లైసెన్సుల కొరకు అర్హత కలిగిన ప్రజలు దరఖాస్తు చేసుకుంటే, స్టాక్ హోల్డింగ్ . కార్పోరేషన్ వారు సత్వరమే లైసెన్సులు మంజూరు చేస్తున్నారు. పైగా, దస్తావేజులను నాన్ జుడీషియల్ స్టాంపుల మీద రాసుకున్నా, ఈ స్టాంపింగ్ ద్వారా ముద్రలు పొందినా రిజిస్ట్రేషన్ కు అనుమతించేలా సబ్ రిజిస్ట్రార్లందరికీ మార్గదర్శకాలు.ఇప్పటికే జారీ చేయబడ్డాయి. మీ సమీపంలోని ఈ-స్టాంపింగ్ కేంద్రాల, లైసెన్స్ వెండర్ల అందుబాటు వివరాలను సంబంధిత వెబ్సైట్లలో తెలుసుకోవచ్చును. ఇప్పటికే వివిధ ప్రభుత్వ రంగ సంస్థలూ, బ్యాంకులలో వాడకంలో ఉండి, సులువుగా, వేగంగా, వెంటనే పూర్తయ్యే ఈ-స్టాంపింగ్ విధానాన్ని ప్రజలు విరివిగా వినియోగించు కోగలరు. కర్నూలు రేంజ్ డిఐజీ పరిధిలోని కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో విస్తరించిన అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ప్రజల ఉపయోగార్థం నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్లు అందుబాటులో ఉన్నాయి. పది, ఇరవై, యాభై, వంద రూపాయల ముఖవిలువ గల స్టాంపులు ఆయా సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయాల్లోని కౌంటర్లలోనూ, అధికృత స్టాంపు వెండర్ల వద్ద ఇవి అమ్మకానికి ఉన్నాయి. ఏ కార్యాలయ పరిధిలోనైనా స్టాంపుల నిల్వలు తగినంతగా లేకుంటే, వెంటనే పొరుగు జిల్లాల నుంచి సర్దుబాటు ప్రక్రియ జరుగుతున్నది. నాన్ జుడీషియల్ స్టాంపుల కృతిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలుంటాయి. నాన్ జుడీషియల్ స్టాంపుల అందుబాటు విషయమై ఎలాంటి వదంతులను, ప్రచారాలనూ ప్రజలు విశ్వసించవద్దని,ఏదైనా సమాచారం కొరకు నేరుగా ఆయా జిల్లాల జిల్లా రిజిస్ట్రార్లను సంప్రదించవచ్చనీ రిజిస్ట్రేషన్ స్టాంప్స్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, పి.జి.ఎస్. కళ్యాణి తెలిపారు.

వాటర్ ట్యాంక్‌ను రక్షించండి

మద్దికెర,మే 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని బురుజుల గ్రామంలో ఉన్నటువంటి ఏకైక వాటర్ ట్యాంక్‌ను రక్షించండి మహాప్రభు అంటూ గ్రామస్తులు కోరుతున్నారు. అసలే వేసవికాలం గ్రామంలో ఉన్న ఏకైక వాటర్ ట్యాంక్ చీలికలు వచ్చి రాడ్లు తేలి కూలడానికి సిద్ధంగా ఉన్నానని చెబుతున్నట్లుగా ఉందన్నారు. అనేకమార్లు మండల అధికారులకు తెలియజేసినప్పటికీ పిట్టించుకోకపోగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వాటర్ ట్యాంకుకు మరమత్తులు చేపట్టమని అడగడం జరిగిందన్నారు. నీరు వృధాగా పోవడంతో పాటు భవిష్యత్తులో మరింత చీలికలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని త్వరగా మా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

అధికారులు వివరణ :- వాటర్ ట్యాంకు చీలికలు వాస్తవమే అయితే నీరు వృధాగా పోవడం లేదు త్వరలోనే జల జీవన్ మిషన్ కింద నిధులు వెచ్చించి మరమత్తులు చేపడతామని మయాంక్,పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ తెలిపారు.

ఉచిత మెడికల్ క్యాంపు

కర్నూలు మున్సిపల్, మే 10, ప్రభాతవార్తః అమీలియా హాస్పటల్ వారి సహకారంతో వీకర్ సెక్షన్ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈమెడికల్ క్యాంపుకు 150 మందికి పైగా రోగులు రావడం జరిగింది. కంటి పరీక్షలు, షుగర్ టెస్టులు, బిపి, ఈసిజి, రక్తపరీక్షలు చేసి ఐదురోజులకు సరిపడా ఉచితంగా మందులను పంపిణి చేయడం జరిగింది. అలాగే కంటి అపరేషన్లు అవసరమయ్యే వారికి ఆరోగ్యశ్రీ కింద అపరేషన్లు చేయిస్తామని డాక్టర్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అమీనియా హాస్పటల్స్ వైద్యులు, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్ అలివేలు, జిల్లా నాయకులు కె ఎస్ పద్మ, అనుసూయ, సిపిఎం వార్డు నాయకులు జమ్మన్న, గుర్రప్ప, కబీర్‌తోపాటు ల్యాబ్‌టెక్నిషియన్లు, నర్సులు సుకన్య, స్వప్నలు పాల్గొన్నారు.

పెట్రోల్ లీక్ అయి హైవేపై బైక్ దగ్ధం

నంద్యాల, మే 10, ప్రభాతవార్తః కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై యర్రగుంట్ల గ్రామసమీపంలో మోటర్ సైకిల్ కాలి దగ్ధమయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మహానంది మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన శంకర్ మోటర్‌సైకిల్‌పై బయలుదేరారు.జాతీయ రహదారి మార్గమధ్యలో శిరివెళ్ల మండల యర్రగుంట్ల స్టేట్‌బ్యాంకు వద్ద పెట్రోల్ లీక్ అయి మంటలు చెలరేగాయి దీంతో వాహనదారుడు బైకు ఆపి పక్కకు వెళ్లిపోయాడు. చుస్తుండగానే క్షణాల్లో మోటర్‌సైకిల్ దగ్ధం అయి ప్రాణాలతో తృటిలో తప్పించుకున్నాడు శంకర్. జాతీయ రహదారి నిర్వాహణ కమిటీ సభ్యులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

సప్లిమెంటరీలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఆస్పరి,మే 10,ప్రభాతవార్త : కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో చదివుతూ పది ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఏపిసి సమగ్ర శిక్ష అదనపు కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం స్థానిక కెజిబివి పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను ఏపిసి వేణుగోపాల్,జిసిడిఓ సునీత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మారుతిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో చదువుతూ ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కోడుమూరు,గూడూరు,ఆదోని,ఆస్పరి,కల్లూరు కెజీబివిల్లో ఈ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి తీరాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాస్ అయ్యేటట్లు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచన,సలహాలు చేశారు. విద్యార్థులు కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలన్నారు. కెజిబివి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, హొళగుంద కెజిబివి ప్రిన్సిపల్ రుక్సానా పర్వీన్,సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు దుస్తుల పంపిణీ

- హమాలీలతో నాకు ప్రత్యే క అనుబంధం ఉంది : బీసీ రాజారెడ్డి

- ప్రజలందరి ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం

బనగానపల్లెరూరల్,మే10,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక హమాలీలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.తన తండ్రి కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం పట్టణంలోని హమాలీలకు బీసీ రాజారెడ్డి ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బీసీ గుర్రెడ్డి 1993వ సంవత్సరంలో మరణించారని అప్పటి నుండి ఆయన జ్ఞాపకార్థం ఆయన పేరు మీద ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పం తీసుకోవడం జరిగిందన్నారు.అందులో భాగంగానే 1994వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం పేదలకు,విద్యార్థులకు తదితరులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేస్తున్నమన్నారు.అదే విధంగా ఈ ఏడాది 70మంది హమాలీలకు రూ.67వేలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.1994 నుంచి నేటి వరకు 29ఏళ్లుగా దుస్తుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.1986 నుంచి పట్టణంలోని హమాలీలతో నాకు మంచి అనుబంధం ఉందని వారి కష్టం విలువ తనకు తెలుసునన్నారు.అప్పట్లో తనకు సంబంధించిన రాజా అండ్ కో అనే సంస్థలో ఎంతో మంది హమాలీలు పనిచేసేవారు ఆయన గుర్తు చేశారు. రాత్రిపగలు అనే తేడా లేకుండా అహర్నిశలు హమాలీలు శ్రమిస్తుంటారని వారి శ్రమను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.తాను చేసే సేవా కార్యక్రమాల వెనుక అన్నదమ్ముల సహకారం మరువలేనిదన్నారు.ప్రతిఒక్కరు తల్లిదండ్రులను ప్రేమించాల్సిన అవసరం ఉందన్నారు.తల్లి,తండ్రి తరువాతే గురువు,దైవం అని ఆయన అన్నారు.తల్లిదండ్రుల పేరు మీద సేవా కార్యక్రమాలు చేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.జీవితమనే సాగరంలో ఎన్నో తప్పొప్పులు చేస్తుంటామని పిల్లలు ఎన్ని తప్పులు చేసినా వెనుకేసురావడం తల్లిదండ్రుల ప్రేమకు నిదర్శనమన్నారు. డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కీ.శే.లు బీసీ గుర్రెడ్డి క్రమశిక్షణకు,నిక్కచ్చితనానికి మారుపేరన్నారు.బీసీ గు రెడ్డితో తనకు ఎంతో స్నేహసంబంధాలు ఉండేవని ఆయన ఎప్పుడు పేద ప్రజలకు ఏదో సహాయం చేయాలని తపిస్తుండేవారన్నారు.బీసీ గుర్రెడ్డి కలను,ఆశయాలను ఆయన తనయుడు బీసీ రాజారెడ్డి నెరవేరుస్తుండడం అభినందనీయమన్నారు.బీసీ గుర్రెడ్డి పెద్ద కుమారుడు కీ.శే. బీసీ బాలతిమ్మారెడ్డి సైతం వారి కుటుంబానికి దిక్సూచిలా ఉంటూ సలహాలు,సూచనలు ఇస్తుండేవారని ఆయన మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.ఈ సందర్భంగా బీసీ బాలతిమ్మారెడ్డి మృతికి నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.భవిష్యత్తులో నిరుపేదల కోసం బీసీ రాజారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతారని డాక్టర్ విజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల పేరు మీద బీసీ రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేదల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిత్యం పరితపిస్తుంటారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

వీగిపోయిన నిధుల మళ్లింపు తీర్మానం

: రసాభసాగ మారిన మండల మీట్

జూపాడుబంగా ్ల, మే 10 , ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిపి సువర్ణమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి హాజరైయారు. ఈ సమావేశానికి 8 మంది ఎంపిటిసి సభ్యులు హాజరైయారు. మండలాభి ృద్ధి కోసం ఎంపిపి ఆధ్వర్యంలో సిద్ధం చేసిన అజెండాను ఎంపిడిఓ మంజులావాణి చదివారు. మండల పరిషత్ భవనం మర్మత్తుల కోసం గత యేడాది మండల పరిషత్ తీర్మానంతో రూ.6లక్షలు కేటాయించారు. అయితే ఈ నిధులను తరిగోపుల గ్రామ పంచాయితీలో సిసి రోడ్డు నిర్మాణం కోసం మళ్లించాలని, పంక్షవల్ కమీటీలైన హ్యూమన్ రిసోర్సు మేనేజ్ మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ న్యాచురల్ మేనేజ్‌మెంట్, న్యాచురల్ రిసోర్స్ మెనేజ్‌మెంట్ కమీటీలను రద్దు చేసి నూతన కమీటీలను ఏర్పాటు చేయాలని సభలో ఎంపిపి తీర్మానం ప్రవేశ పెట్టడంతో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సిఈఓ కలుగ చేసుకుని ఎంపిపి ప్రవేశ పెట్టిన తీర్మాణాలను ఎంత మంది సభ్యులు ఆమోదిస్తారో తెలియజేయాలన్నారు. దీంతో సభకు హాజరైన ఎంపిటిసి సభ్యులు అందరూ ఎంపిపి ప్రవేశ పెట్టిన తీర్మాణాలను వ్యతిరేకించారు. దీంతో రెండు తీర్మానాలు వీగిపోవడంతో సభ రసాభసాగా మారింది. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ అధికారులు ఎవ్వరు తనకు సహకరించడంలేదని, ఆమోదించబడిన పనులను మార్చమంటే మార్చడం లేదని ఎంపిపి సువర్ణమ్మ ఫిర్యాదు చేయడంతో తాను సర్వసభ్య సమావేశానికి రావడం జరిగిందన్నారు. బ్లాక్ పంచాయితీ డెవలప్‌మెంట్ ప్లాన్‌కు తప్పనిసరిగా ఎంపిపి తీర్మానం చేసి వుండాలని, లేని పక్షంలో మండల అభివ ృద్ధికి కోసం నిధులు మంజూరు కావన్నారు. జనవరి, పిబ్రవరి, మార్చి నెలలకు సంబందించి కరెంట్ బిల్లులు,స్టేషనరీ బిల్లులకు సంబందించిన నిధులు మంజూరుకు సభ్యులు తీర్మానం చేయాల్సి వుందన్నారు. ఎంపిపి ప్రవేశ పెట్టిన తీర్మానం వీగిపోతే తీవ్రపరిణాలు వుంటాయని గతంలో సిఈఓ ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించినపుడు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే మండల మీట్‌లో ఎంపిపి ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలు వీగిపోవడంతో జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారనే వేచి చూడాల్సిందే. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేధికలను సభలో చదివారు. ఈ కార్యక్రమంలో జెడ్పీస్సి జగదీశ్వరరెడ్డి, వైస్ఎంపిపిలు రమణమ్మ,క ృష్ణారెడ్డి, ఈఓపిఆర్‌డి మణిమంజరి, పిఆర్ఏఈ బషీర్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర తదితర శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫోటో యాప్‌ను రద్దు చేయాలి

- మే 15న కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

మిడుతూరు, మే10, ప్రభాతవార్త ; ఉపాధి కూలీలకు ఆన్‌లైన్ ద్వారా హాజరు తీసుకుంటున్న ఫోటో యాప్‌ను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి నిధులు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చింతపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పకీర్‌సాహెబ్, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టి.ఓబులేష్, రైతుసంఘం మండల నాయకులు రామకృష్ణ పరిశీలించి వారి సమ్యలను తలెఎఉసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం 2023-24 బడ్జెట్ కేటాయింపుల్లో ఈ పథకానికి భారీ కోత విధించిందన్నారు. ఈ యేడాది కేటాయింపుల్లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. వంద రోజులు పని కల్పించాలంటే ఈ పథకానికి రెండు లక్షల 72 వేల కోట్లు అవసరం, ఇది కాక 2023 జనవరి 1 నుంచి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా హాజరును తప్పనిసరి చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించిందన్నారు. సర్వర్ ప్రాబ్లం వల్ల హాజరు ఆన్‌లైన్ కాకపోతే కూలీలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా కూలీలు పనిచేసే చోట టెంటు సౌకర్యం, మెడికల్, మజ్జిగ, మంచినీరు, రమణ చార్జీలాంటివి అన్ని రద్దు చేసిందన్నారు. ప్లే స్లిప్పు రవాణా చార్జీలు ఇవ్వాలన్నారు. పనిచేసే చోట టెంటు సౌకర్యం మెడికల్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం కలిఎ చాలాలన్నారు. కొత్త పనిమూట్లు ఇవ్వాలని, పొరపలుగు సాన పెట్టుకోవడానికి బిల్లులు ఇవ్వాలన్నారు. 200 రోజులు పనులు కల్పిస్తూ రూ.600 వేతనం ఇవ్వాలన్నారు. పనికోరే వారందరికీ పని కల్పిస్తూ పట్టణాల్లో ఉపాధిహామీ కల్పించాలన్నారు. కాబట్టి ఉపాధి కూలీలందరూ ఏకధాటిగా మన డిమాండ్లు సాధించుకోవడానికి ఈనెల 15న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. సీఐటీయూ మండల నాయకులు లింగస్వామి, చిన్నస్వాములు, రమణ, శివుడు, శేఖర్, రాములమ్మ, శేషమ్మ, ప్రశాంతి, లక్ష్మిదేవి, విక్టోరమా తదితర కూలీలు పాల్గొన్నారు.

సీడ్స్ డీలర్ల మాయా జాలం

- ఒకటి కంటె మరోకటి కొనాల్సిందే.. డీలర్ల హుకుం...

- డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను బ్లాక్ చేసిన డీలర్లు

- పత్తి విత్తనాల విక్రయాలపై కన్నెర జేసిన రైతులు

కోడుమూరు, మే 10 , ప్రభాతవార్త ః

త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌కు ఈ ఏడాది పత్తి విత్తన సాగుకు భారీగా రైతులు సాగుకు సమాయత్తం అయ్యారు. ఈ అవసరాన్ని ఆసరాగ చేసుకున్న పట్టణంలో ఉన్న సీడ్స్ డీలర్ల మాయ జాలంకు రైతులు తీవ్రంగా మోసపోతున్నారు. పత్తి విత్తనాలకు వచ్చిన డిమాండ్‌కు రైతులకు భారీ ఎత్తున విక్రయించేందుకు స్టాక్‌ను కూడా భారీగా తెప్పించారు. అయితే ఈ సీజన్‌లో కూడా అధిక శాతం రైతులు పత్తి పంటలనే సాగు చేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. పత్తి విత్తన డిమాండ్‌ను గ

రాహుకేతు ప్రతిష్ట మహోత్సవాలు

మహానంది, మే 10, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహానంది క్షేత్రంలో రాహుకేత ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దాతలు హరికిషన్ దంపతులు పూజకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, పంచగవ్వప్రసానచేసి దాతలకు కంకణధారణ అనంతరం నూతన రాహుకేతు విగ్రహాలకు కంకణధారణ చేసి రాహుకేత మండపంలో ప్రవేశించిన అనంతరం మూలమంత్ర అనుష్టానములు నిర్వహించారు. అనంతరం వేదపండితులు మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం రాహుకేతు మండప నిర్మాణానికి దాతల సహకారంతో నిర్మించడం జరిగిందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ అధికారులు కోరారు. భక్తులు ఈరాహుకేతు పూజకార్యక్రమాలు సుదూర ప్రాంతాలకు మహానంది క్షేత్రంలోనే రాహుకేతు పూజ, కాలగర్భదోశ పూజ, అంగారక పూజ ఈక్షేత్రంలో చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో దాతలు, ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారా కోణంలో కాకుండా సేవా దృక్పదంతో బ్యాంకులు పనిచేయాలి - జాయింట్ కలెక్టరు

నంద్యాల విద్య, మే 10, ప్రభాతవార్తః వ్యాపారా కోణంలో కాకుండా సేవా దృక్పదంతో ప్రజలకు రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి దోహదపడాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఎంఎస్ఆర్ కాంప్లెక్స్‌లో బ్యాంకు అఫ్ మహారాష్ట్ర నంద్యాల బ్రాంచ్ బ్యాంకు ఎటిఎంను ప్రారంభించారు. సెంటర్ జోనల్ మేనేజర్ జిఎస్‌డి ప్రసాద్, బ్రాంచి మేనేజర్ వి హరికృష్ణలతో కలిసి జేసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ బ్యాంకు అఫ్ మహారాష్ట్ర 36వ బ్రాంచిని నంద్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బ్యాంకు సేవలు విస్తరించడంతో పాటు బ్యాంకు అభివృద్ధిబాటలో నడవాలని జేసి అకాంక్షించారు. జోనల్ మేనేజర్ మాట్లాడుతూ ఏపీలో 36 శాతం ఏర్పాటు చేశామని ఈబ్యాంకు ద్వారా సర్వీసులు, సేవలు అందరికి అనుకూలంగా ఉండే స్కీంలు అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాపారులకు, వ్యవసాయదారులకు ఉద్యోగులకు, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా అవకాశాలున్నాయన్నారు. ప్రతిజిల్లాలో 2వ బ్రాంచి ఏర్పాటు చేస్తామన్నారు. గత ఏడాది బ్యాంకు అభివృద్ధి చుస్తే రూ.4.09 కోట్ల వ్యాపారంతో ముందంజలో ఉందన్నారు. రాబోయే కాలంలో బ్యాంకు అఫ్ మహారాష్ట్ర అనేక బ్రాంచిలు ఏర్పాటుచేసి ప్రతిసెంటర్‌లో ఏటిఎం సెంటర్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. హౌసింగ్ లోన్స్, రిటైల్ లోన్స్, బిజినెస్ లోన్స్, ఇవ్వడం జరుగుతుందన్నారు. రైస్‌మిల్లులకు కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుకు బిజినెస్ లోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. హౌసింగ్‌లోన్స్ 8.4 శాతంతో ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో మెడిసేవా అధినేత మల్లు రామచంద్రారెడ్డి, పరంజ్యోతి, పీరా, పలువురు సీనియర్ కస్టమర్లు, జోనల్ మేనేజర్, బ్రాంచి మేనేజర్లను సన్మానించారు. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లీంల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకూడదు

కర్నూలు న్యూసిటి, మే 10, ప్రభాతవార్తః ముస్లీం సోదరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఏ నాయకుడైన సరే ఏ మత గ్రంధాలను ఉపయోగించకుండా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా నాయకులు, జిల్లా అధ్యక్షుడు జహంగీర్, నగర అధ్యక్షుడు ఆశ్వక్ హుసేన్ సిటి కౌన్సిల్ సభ్యులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తుండగా కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ పవిత్ర గ్రంధమైన ఖురాన్‌ను చేతపట్టుకొని ప్రమాణం చేస్తు పక్ ఫ్బోర్డు భూమి విషయపై నారా లోకేష్‌పై వాదోపవాదాలు చేస్తుండగా సదరు న్యూస్ 10 దీనిలో లైన్లో ప్రసారం జరుగుతుండగా ఉమా గౌరిశెట్టి మరియు వెంకటసుబ్బారావు భీమినేని అను వీరిద్దరు పవిత్ర గ్రంధమైన ఖురాన్‌ను ముస్లీంలను నోటితో చెప్పలేని పదజాలంతో దూషించారు. ముస్లీంల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఉచ్చరించినందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క యూట్యూబ్ అకౌంట్లను డిలిట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు అషా ఫ్క్ హుస్సేన్, జలీల్ అహ్మద్, షఫీ, హాబిబ్‌ఖాన్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై లోకేష్ చర్చ

కర్నూలు న్యూసిటి, మే 10, ప్రభాతవార్తః కర్నూలు జిల్లా యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నేషనల్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘర్షన సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అద్యక్షులు తెన్నేటి కిశోర్ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ అంశంపై చర్చించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ధరూర్ నరేష్ మాదిగ, కర్నూలు జిల్లా అధ్యక్షులు దివాకర్ మాదిగ, కర్నూలు జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జీ ప్రశాంత్‌కుమార్ మాదిగ, వర్గీకరణ అంశంపై చర్చించడం జరిగింది. అనంతరం మాదిగలకు న్యాయం చేయాలని నారా లోకేష్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

వేసవి విజ్ఞాన శిబిరం

కర్నూలు విద్య, మే 10, ప్రభాతవార్తః కర్నూలు జిల్లా కేంద్ర గ్రంధాలయ సంస్థ నందు సోమవారం 08-05-2023 11-06-2023 వరకు వేసవి విజ్ఞాన శిబిరం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించబడింది. కార్యక్రమానికి మద్దూరు సుభాష్ చంద్రభోష్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షత వహించారు. బుధవారం ఉదయం 8.30 గంటల నుండి 12 గంటల వరకు వాలంటీర్లతో విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8.30 9 గంటల వరకు పుస్తకాలు చదివించడం, రిటైర్డు లెక్షరర్ టిడి వుశేన్‌పీరా గారిచే విద్యార్థులకు నైతిక విలువలు బాధ్యతల గురించి కథల ద్వారా సామెతల ద్వారా చక్కగా తెలియజేస్తు ఇంగ్లీషు మీడియంలో గ్రామర్ వివరించారు. 9 గంటల నుంచి 10.30 గంటల వరకు బిటి శర్మ యోగ మెడిటేషన్ ద్వారా చక్కని ఆరోగ్యం మేదస్సు రావడానికి విద్యార్థులకు యోగ ధ్యానం నిర్వహించారు. అనంతరం సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు వ్యక్తిత్వం, వికాసం కోసం చక్కని కథలు వినిపించారు. వి గిడ్డయ్యచే ఆటలపాటలందు చాకచక్యం మెలకువలు నేర్పుతూ విద్యార్థులచే చేస్తు క్యారంబోర్డులాంటి ఆటలు అడించారు. కార్యక్రమలో కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షతన డిపూ ్యటి లైబ్రేరియన్ వి పెద్దక్క నిర్వహించారు.

రోడ్డుకు స్పీడ్ బ్రేకర్ వేసి ప్రజల ప్రాణాలు కాపాడండి

ఆదోని రూరల్, మే 10, ప్రభాతవార్త : రోడ్డుకు స్పీడ్ బ్రేకర్ వేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి తిక్కప్ప, మండల ఉపాధ్యక్షులు కె లక్ష్మన్నలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో కెవిపిఎస్ ఆద్వర్యంలో బస్టాండ్‌లో రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దహరివాణం బస్టాండ్‌లో రోడ్డుకు స్పీడ్ బ్రేకర్ లేనందున ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనాలు కూడా ఎక్కువగా తిరుగుతున్నాయని కానీ సంబంధిత అధికారులు మాత్రం స్పీడ్ బ్రేకర్ వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు స్పీడ్ బ్రేకర్ వేయాలని వారు డిఉమండ్ చేశారు. లేనిపక్షంలో రోడ్డు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గురు బసవ, లింగప్ప, రఘు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల ఆసుపత్రిలో మత్తు డాక్టర్,స్కానింగ్ డాక్టర్‌లు 24గంటలు ఉండేలా చూడాలి

ఆదోని రూరల్, మే 10, ప్రభాతవార్త : ప్రభుత్వ స్త్రీల ఆసుపత్రిలో మత్తు డాక్టర్,స్కానింగ్ డాక్టర్‌లు 24గంటలు డ్యుటీలో ఉండేలా చూడాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సహాయ కార్యదర్శి విజయ్‌లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో పట్టణానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ సృజనను నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులు స్త్రీల ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులకు ప్రజలు అధిక సంఖ్యలో వ్యాధులను బాగు చేసుకోవడానికి వస్తుంటారన్నారు. కర్ణాటక నుంచి కూడ అధిక సంఖ్యలో వస్తారన్నారు. వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వ డాక్టర్లు పూర్తిగా విఫలం చెందుతున్నారన్నారు. ఆసుపత్రి నందు మత్తు డాక్టర్ లేక స్కానింగ్ డాక్టర్ లేక రాత్రి సమయంలో స్త్రీల ఆసుపత్రి నందు అనేక ఇబ్బందులకు గురై ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి డాక్టర్లను ఎక్కువ సంఖ్యలో నియమించి 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ఆసుపత్రిలో పరికరాలు లేనందున ప్రతిఒక్కరిని కర్నూలుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రి నందు పరికరాలు నియమించి పేద ప్రజలను ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మందాకృష్ణ మాదిగ ఆశయ సాధనకు కృషి చేద్దాం

తుగ్గలి, మే 10, ప్రభాతవార్త : మందాకృష్ణ మాదిగ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎంఎస్‌పి జిల్లా కోకన్వినర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో దళిత వాడలోని మాదిగలతో కలిసి మిషన్ 50డేస్ పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి పార్టీల బలోపేతానికి మాదిగలు ఐక్యతతో కృషి చేయాలని కోరారు. గత 29సం॥లుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమ చరిత్రను మందాకృష్ణ మాదిగ సాధించిన ఫలితాలను అలుపెరుగని పోరాటాలను గూర్చి ప్రస్తుతం ఎస్‌సి ఏబిసిడి వర్గీకరణ గురించి రాబోయే కాలంలో ఎంఎస్‌పి పార్టీని చట్టసభల్లోకి తీసుకురావడానికి మన వంతు భాద్యత, మన వంతు పాత్ర ఎలా తీసుకెళ్లాలని సూచించడం జరిగిందని తెలిపారు. పాలక పక్షాలు, ప్రతిపక్షాలు ఎస్‌సి ఏబిసిడి వర్గీకరణ పట్ల వాళ్ల నిర్లక్ష్య వైఖరిని కూడా ఎండగట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తు ఉద్య మాలపై మందాకృష్ణ మాదిగ తీసుకునే ఏ నిర్ణయాలకైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అందులో భాగమే ఎంఎస్‌పి పార్టీ గ్రామ కమిటీ, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు పులికొండ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వినర్ రవి మాదిగ, ఎంఎస్‌పి తుగ్గలి మండల కన్వినర్ చిన్న, అంజి మాదిగలతో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రతిరోజు 100 ఇళ్లు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు తీసుకోండి

:- ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి :- జిల్లా కలెక్టర్ డా.జి. సృజన

ఆదోని రూరల్, మే 10, ప్రభాతవార్త : ప్రతిరోజు 100ఇళ్లు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడడంతో పాటు ఇంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా బుధవారం పట్టణంలోని జగనన్న కాలనీలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ డా.జి. సృజన స్థానిక శాసనసభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌లతో కలిసి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.జి. సృజన పట్టణంలోని ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ సిబ్బందిని ఆరా తీయగా లేఔట్‌లో మొత్తం 5001ఇళ్లు మంజూరు అందులో బేస్మెంట్ లెవెల్‌లో 1248, రూఫ్ లెవెల్-30, ప్లింత్ భీమ్-3037, ప్లింత్ కాంక్రీట్ లెవెల్-82, లింటెల్ లెవెల్-2, మిగిలినవి 702ఇంకా మొదలు కాలేదని హౌసింగ్ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సామాగ్రి వర్షపునీటిలో అలాగే ఉండడం పట్ల సదరు సామాగ్రి పాడయ్యే అవకాశం ఉందని నీటిని మోటార్ ద్వారా పంప్ చేసి బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ప్రతినిధిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలా వర్షపు నీటికి పాడవకుండ ఎత్తైన ప్రదేశంలో సామాగ్రిని నిల్వ చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టరు భాస్కర్‌రెడ్డితో ఫోన్ ద్వారా సంభాషిస్తూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయడంతో పాటు కార్మికులకు సరైన సమయంలో కూలీ ఇచ్చేలా చూడాలన్నారు. ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతిరోజు ఇళ్ల నిర్మాణాలు పనులు కూడా సమీక్షించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన నగదు సరైన సమయంలో జమచేయడం జరుగుతుందని అందుకు ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. ఆదోని శాసనసభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి కాంట్రాక్టర్‌తో ఫోన్ ద్వారా సంభాషిస్తూ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఓ గీతావాణి, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్ట

తుగ్గలి, మే 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో బుధవారం వాల్మీకి విగ్రహ నూతన ప్రతిష్ట కార్యక్రమం గ్రామపెద్దల ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహానికి పండితులు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి ఆదెమ్మ, సర్పంచ్ సౌజన్య, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతా దేవి, ఆ గ్రామ వైసిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డితో పాటు మరింత మంది నాయకులు, గ్రామ పెద్దలు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ప్రపంచానికే వెలుగులు ఇచ్చారని అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతమని అన్నారు. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి వాల్మీకి అన్నారు. అందరు వారి జీవిత చరిత్రను ఆలకింపు చేసుకుని రామాయణ మహా కావ్యంతో మంచి, చెడుల విక్షణతో ఇతరులకు ఆదర్శంగా నడుచుకోవడానికి మార్గదర్శకమన్నారు. మనిషి మనిషిగా బ్రతకడానికి మనం ఆచరించాల్సిన నీతివంతమైన ఆచరనీయమైన మరెన్నో పవిత్రమైన విషయాలు అన్ని కులాల వారికి వాల్మీకి మహర్షి రాసిన గ్రంధాల్లో క్లుప్తంగా ఇమిడి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఫలితాల్లో నారాయణ ప్రైమ్ స్కూల్ ప్రభంజనం

ఆస్పరి, మే 10, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, జనరల్ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థలో 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో నారాయణ ప్రైమ్ స్కూల్ ప్రభంజనం సృష్టించిందని నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చేరేందుకు పరీక్ష నమోదు చేసుకున్న ప్రతిఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషమన్నారు. ఇందులో 5మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకుల ప్రభంజనం సృష్టించారన్నారు. ఈ గురుకుల పాఠశాల ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంతో పాఠశాల ముందు టపాకాయలు పేల్చి విద్యార్థులకు స్వీట్లు తినిపించారు. ఈ ర్యాంకులకు కృషి చేసిన ఉపాధ్యాయులు, తమకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో బి అఖీల 50/45(42వ ర్యాంకు), డి సాయిసింధు 50/43(97వ ర్యాంకు), మనోజ్ 50/38(245వ ర్యాంకు), కావ్య 50/36(344వ ర్యాంకు) సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ సతీష్ కుమార్, రామకృష్ణ, వీరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చోరి సొమ్ము బాధితురాలికి అప్పగింత

వెల్దుర్తి, మే 10, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణంలోని ఇందిరాగాంధీ నగర్‌లో నివాసముంటున్న బిసి పాయింట్ నిర్వాహకురాలు ఆర్.వెంకటేశ్వరమ్మ ఇంట్లో ఏప్రిల్29, 2022న దొంగతనం జరిగింది. ఈ విషయంపై ఆమె కుటుంబసభ్యులతో కలిసి ఆ సమయంలో నగదుతో పాటు బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు విచారణ చేపట్టారు. ఇటీవల కర్నూలులో దొంగల ముఠా పట్టుబడగా అందులో వెల్దుర్తి పట్టణంలో దొంగతనం చేసినట్లు ఒప్పుకొని అతని వద్ద గల బంగారు గొలుసును పోలీసులకు అప్పజెప్పాడు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు దొంగ నుంచి రికవరీ చేసిన ఆ గొలుసును బాధితురాలికి అప్పగించాలని ఆదేశాలు జారీ చేయగా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్సై శివరామిరెడ్డి చేతుల మీదుగా వెంకటేశ్వరమ్మకు బంగారు గొలుసును అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ నర్సి రెడ్డి, నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన రిజ్వానా సాబ్

మద్దికెర, మే 10, ప్రభాతవార్త : మద్దికెర మండల నూతన ఎస్ఐగా రిజ్వానా సాబ్ బుధవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సోదర భావంతో మెలగాలన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు మండలంలో చోటు లేకుండ చేస్తానన్నారు. ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన రిజ్వానా సాబ్‌కు పోలీస్ సిబ్బందితో పాటు పలువురు పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీ దొంగలు అరెస్టు

:- తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున

తుగ్గలి, మే 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన తుగ్గలిలో ట్రాక్టర్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను బుధవారం ఉదయం అరెస్టు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు తుగ్గలిలోని ఊరు చివరన ఉన్న విశ్వం దాబా బయట ఇద్దరు వ్యక్తులు ట్రాక్టర్ ఇంజన్‌తో నిలబడడం జరిగిందని తమ సిబ్బందిని చూసి వారు పారిపోవుటకు ప్రయత్నించగా ఎంతో చాకచక్యంగా పట్టుకుని వారిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరు పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందన్నారు. హోసూరు చాకలి రవీంద్ర అనే వ్యక్తి పారిపోగా చాకలి బొజ్జన్నను పట్టుకుని విచారించగా ఏపి39కెజి 8622 ట్రాక్టర్ ఇంజన్ సహాయంతో ఈ నెల 5న రాత్రి సుమారు 11.30గంటల సమయంలో తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో ఊరు చివరన ఉన్న చింతచెట్టు వద్ద ఆపి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని అలాగే ఏప్రిల్ 27న రాత్రి 11గంటల సమయంలో మద్దికెర గ్రామ ఊరి చివరన గుంతకల్ వైపు సుంకులమ్మ గుడి వెనకాల పొలంలో ఆపి వున్న ట్రాక్టర్ ట్రాలీని దొంగలించడం జరిగిందని తెలిపారు. దీంతో అతనిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు ట్రాక్టర్ ట్రాలీలను ఒక ట్రాక్టర్ ఇంజన్‌ను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

డిఎడ్ కోర్సులో ప్రవేశానికి డిసెట్-2023

-నోటిఫికేషన్ విడుదల

నంద్యాల విద్య, మే 10, ప్రభాతవార్తః రాష్ట్రంలో డైట్ కళాశాలల్లో రెండు సంవత్సరాల డిఎడ్ కోర్సులో ప్రవేశానికి ఎంట్రెన్స్ పరీక్ష డిసెట్ 2023 నోటిఫికేషన్ విడుదల చేస్తు కన్వీనరు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అన్‌లైన్ ద్వారా పరీక్ష ఫీజు ఈనెల 10వ తేది నుంచి 27వ తేది వరకు చెల్లించాలని చివరితేది 27-05-2023 లోపల పరీక్ష కట్టాలన్నారు. అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి ఈనెల 28వ తేది అఖరు. హాల్‌టిక్కెట్లు 29 తేది నుంచి జూన్ 4 లోపల అన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలి. డిసెట్ పరీక్ష జూన్ 12, 13 తేదిల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రవేశపరీక్ష జరగనుంది. జూన్ 19న పరీక్ష ఫలితాలు ర్యాంకులు, విడుదల చేస్తామన్నారు. ఫస్ట్ కౌన్సిలింగ్ జూన్ 20, 21 తేదిల్లో అనంతరం సీట్లు కేటాయింపు జరుగుతుంది. తరగతులు జూలై 10వ తేది నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. అర్హతగల అభ్యర్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అర్హులైన రైతులు పండ్లతోట పెంపకాలను సద్వినియోగం చేసుకోండి : ఏపిఓ హేమసుందర్

ఆలూరు, మే 10, ప్రభాతవార్త : ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన పండ్లతోట పెంపకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ హేమసుందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అరికెర గ్రామంలో రైతులతో ఏపిఓ హేమసుందర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-24కు ఆలూరు మండలంలో ఉన్న రైతులకు ఆర్థికంగా ఉపయోగం కొరకు పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామన్నారు. ఐదెకరాల లోపు పొలం ఉన్న రైతులు మామిడి, జామ, సపోట, స్వీటు, ఆరెంజ్, గులాబీ, మునగ, టెంకాయ తదితర మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు పాస్‌పుస్తకం, జాబ్‌కార్డు జిరాక్స్‌లు తీసుకుని ఆలూరు ఎన్ఆఈజిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకుడు వీరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలాలు లీజుకై టెండర్లు

ఆదోనిలీగల్, మే10, ప్రభాతవార్త ; కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆదోని బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఖాళీగా ఉన్న 1;30 ఎకరాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం 15 సంవత్సరాల కాల వ్యవధితో అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వడానికి టెండర్లు పిలుస్తున్నట్లు ఆదోని డిపో మేనేజర్

గడప గడపకు సంక్షేమం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- వంద శాతం హామీలు నెరవేర్చిన సీఎం - చల్లా శ్రీలక్ష్మి

అవుకు,మే10,ప్రభాతవార్త: అవుకు మండలంలోని చనుగొండ్ల గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు చల్లా శ్రీలక్ష్మిలకు గ్రామ ప్రజలు పూలమాలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,చల్లా శ్రీలక్ష్మిలు సంయుక్తంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని సంక్షేమ పాలనను పేదలకు మరింత చేరువ చేయడానికి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేసి ప్రతి గడపను సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకుని వారి సమస్యలకు పరిష్కారం చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు.గ్రామాలల్లో,పట్టణాలల్లో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు.అదే విధంగా అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలలో వంద శాతం మేర నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆమె తెలియజేశారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషంగా పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిపొందడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.అలాగే గ్రామ పరిధిలో రూ.21.80లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,చల్లా శ్రీలక్ష్మిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,మండలస్థాయి అధికారులు ఎంపిడివో ఆజాంఖాన్,తహసీల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్‌బాబు,ఏవో ప్రసాదరావు,ఈవోఆర్డీ కృష్ణవేణి,వెటర్నరీ డాక్టర్ ఐశ్వర్య,ఏఈలు కృష్ణారెడ్డి,పక్కీరయ్య, కరీముల్లా ,గౌస్,ఏపీవో అనిఫా,ఏపీఎం విజయగోపాల్,చనుగొండ్ల గ్రామ సర్పంచ్ వల్లపురెడ్డి లచ్చమ్మ,అవుకు మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,వైఎస్సార్‌సీపీ నాయకులు వల్లపురెడ్డి రామిరెడ్డి, గెలగాని అయ్యపురెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డి,చల్లా చరణ్‌రెడ్డి, సుంకిరెడ్డి,సూర్యనారాయణరెడ్డి,మహేశ్వరరెడ్డి,సందీప్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి,రవీంద్రారెడ్డి,తిరుమలేశ్వరరెడ్డి,తిరుపాల్‌రెడ్డి,గుర్రెడ్డి, పార్థసారథిరెడ్డి,నాగేశ్వరరెడ్డి,పెద్దదస్తగిరి,పురుషోత్తం నాయుడు,దండు సోమయ్య,శ్రీరాముల శేఖర్,సల్మాన్ దేవరత్నం,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సచివాలయాలా..లేక 'సేవ్' ఆలయాలా..?

- గాడి తప్పుతున్న సచివాలయ సేవలు - ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న వైనం

ఆదోని రూరల్,మే 10,ప్రభాతవార్త : అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు..ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశ్యంతో..గ్రామ/వార్డు సచివాలయాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి కాలయాపన చేయకుండ త్వరగా పనులు జరగాలనే ఉద్దేశ్యంతో అలాగే అవినీతి,లంచగొండితనం తరిమికొట్టాలని సచివాలయాలను గ్రామ/వార్డులలో ఏర్పాటు చేసి ప్రభుత్వం సేవలు అందిస్తుంది. అయితే ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా కొందరు సచివాలయ ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ఏ పని జరగాలన్నా..ప్రజల వద్ద నుంచి డబ్బులు ఆశిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సచివాలయాల్లో సచివాలయ విఆర్ఓ,సచివాలయ సర్వేయర్‌లు డబ్బులు ఇస్తే తప్ప పనులు చేయడం లేదని ఆరోపణ. ఇటీవల కాలంలో ఒక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఓ పట్టాదార్ పాస్‌పుస్తకం కోసం రైతు వద్ద నుండి వేలరూపాయలు ముడుపులు తీసుకున్నట్లు సమాచారం. మరి ఇంకా పైస్థాయి అధికారులకు ఇవ్వాలంటూ ఆ రైతును ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. ఈ విషయం బయటకు చెబితే తమ పని జరుగకుండ ఆగిపోతుందేమోననే ఉద్దేశ్యంతో మింగలేక..కక్కలేక..ఆ రైతు కూలీ మద్యన నలిగిపోతున్నాడు. వేరే సచివాలయంలో ఒక విలేజ్ రెవెన్యూ సర్వేయర్ పొలం సర్వే కోసం దరఖాస్తు చేసుకుంటే పైసలు ఇస్తేనే సర్వే చేస్తానంటూ రైతులను బేరసారాలు అడుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సచివాలయ సిబ్బంది కొందరు ఒక్కొక్కరు ఒక్కొక్క కోణంలో రైతులు,ప్రజల నుంచి ముడుపులు తీసుకుంటున్నట్లు బహిరంగ ఆరోపణ. ఎక్కడ విషయం బయటకు చెబితే పనులు జరగవని ప్రజలు బయటకు చెప్పడం లేదు. ఈ విధంగా చేయడం వల్ల సచివాలయాలా..లేక 'సేవ్' ఆలయాలా..అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వం అనుకున్న లక్ష్యం ఇంకెక్కడ నెరవేరుతుందని ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీలు,ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

మీ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది..!

ఆదోని,మే 10,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రూప్-2 వర్గం కృష్ణమ్మ,దేవేంద్రప్పలు వైసిపి ప్రభుత్వం,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిల మీద విమర్శలు చేసేటప్పుడు ముందు మీ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా,మహిళా నాయకురాలు శోభలతలు అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కృష్ణమ్మ పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ఇంగిత జ్ఞానం లేకుండ డైరెక్టర్ బోర్డు పెట్టుకుని తిరుగుతుందన్నారు. మీరు గురువింద నలపెరుగునట్టు అర్లబండలో మీరు చేసిన భాగోతం మఠం తాతల్ని అడిగితే మీ బండారం వాళ్లే చెబుతారని మండిపడ్డారు. మీరు అభివృద్ధి గురించి మాట్లాడే ముందు ఆదోని గురించి తెలియదు మీకు డైరెక్టర్ అయిన తర్వాత నాలుగేళ్లు ఆదోని నియోజకవర్గంలో పత్తాలేని మీరు ఆదోని అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఆదోని నియోజకవర్గంలో మంచినీటి వసతి,సిసి రోడ్లు,డ్రైనేజీలు,బైపాస్ రోడ్లు, మెడికల్ కాలేజ్,సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసిన వ్యక్తి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అని అలాంటి వ్యక్తిని నోటికి వచ్చినట్లు మాట్లాడితే పరువునష్టం దావాకు సిద్ధంగా ఉండాలని,త్వరలోనే మీరు చెబుతున్నటువంటి కబ్జాలు ఆధారాలతో సహా మా నాయకులు ప్రెస్‌మీట్‌లో చెప్పడం జరుగుతాదని అన్ని ఆధారాలు సేకరించి మీ అర్లబండ భాగోతంతో సహా విలేకర్ల సమావేశంలో వివరించడం జరుగుతుందన్నారు. లోకేష్ పాదయాత్రతో ఒరిగిందేమీ లేదని కౌన్సిలర్‌గా గెలవలేని లోకేష్ యాత్ర అది కాస్త తిట్ల యాత్రగా రాష్ట్రంలో తిరుగుతూ ప్రచారాలు చేసుకుంటున్నారు తప్ప ప్రజలకు మీరు ఏం చేస్తామన్న విషయాన్ని వివరించడం లేదన్నారు. ముందు మీరు గ్రూప్-1,గ్రూప్-2లు కలిసి పత్రికలు,మీడియా ముందు మాట్లాడేది నేర్చుకోవాలన్నారు. రోజాను కోతితో పోల్చారు. మరి మీరు పిల్ల కోతులా సభ్యత లేకుండ మాట్లాడితే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుగుణ,కల్పవల్లి,లక్ష్మీ,గోవిందు,లక్ష్మీనారాయణ, రాముడు,ఆంధ్ర,లక్ష్మన్న,శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదోని డీయస్పీగా శివనారాయణస్వామి

ఆదోనిటౌన్, మే10, ప్రభాతవార్త ; ఆదోని నూతన డీయస్పీగా శివనారాయణస్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గత వారంలో ఏఎస్పీగా అదిరాజ్‌సింగ్ రాణా పదవీ బాధ్యతలు చేపట్టి గంటలోపే బదిలీ అయిన విషయం విధితమే. ఈ వారంలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శివనారాయణస్వామిని ఆదోని డీయస్పీగా నియమించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డీయస్పీ వినోద్‌కుమార్ పులివెందులకు బదిలీ అయ్యారు. 1995 బ్యాచ్‌కు చెందిన శివనారాయణస్వామి ఎస్ఐ, సీఐ హోదాలో అనంతపురం, కర్నూలు, నందికొట్కూరులో పని చేశారు. 2020లో డీయస్పీగా పదోన్నతి పొందారు. మొట్టమొదటగా అనంతపురంలో ఏసీబీలో విధులు నిర్వహించారు. కర్నూలులో ఏసీబీలో పనిచేసి అక్కడి నుంచి బదిలీ అయ్యి ఆదోనికి డీయస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా నూతన డీయస్పీ మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే నేరుగా తనను కలిసి సమస్యను పరిష్కరిం చుకోవాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘట నలు జరిగితే తనకు ఫోన్ ద్వారా తనదృష్టికి తీసుకొస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మన్నారు. అనంతరం సీఐలు మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, ఎస్ఐలు డీయస్పీకి పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు.

- ఎమ్మెల్యేను కలిసిన డీయస్పీ

పదవీ బాధ్యతలు చేపట్టిన డీయస్పీ శివనారాయణస్వామి ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిశారు. నేరుగా ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

రేషన్‌బియ్యం పట్టివేత

వెలుగోడు,మే10,ప్రభాతవార్త : వెలుగోడు పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న 145 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకొన్నారు.విజిలెన్స్ సిఐ నాగరాజు తెలిపిన వివరాల మేరకు వెలుగోడు పట్టణానికి చెందిన ఖలీల్,మాలిక్ అనే వ్యక్తులు బొరుగుల వ్యాపారం చేస్తూ రేషన్‌బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడులు జరిపి రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకొని బియ్యం అక్రమరవాణదారులపై 6ఏ కేసు నమోదు చేస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

ప్రజాసంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

- నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

బండిఆత్మకూరు, మే 10, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం కోసం గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం చేపట్టామని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ముందుగా పార్నపల్లె గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ నాయకులు దిలీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, నాయకులు ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అన ంతరం పార్నపల్లె నుంచి యర్రగుంట్ల వరకు నూతనంగా ఏర్పాటు చేసిన తారురోడ్డును ప్రారంభించారు. పార్నపల్లె గ్రామంలో నూతనంగా ఏరా ్పటు చేసిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అరాతీశారు. ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిగురించి లబ్దిదారులకు వివరించి ప్రభుత్వం ముద్రించిన బుక్‌లెట్‌లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అధికారులతో వాలంటీర్లతో ఏమైనా సమస్యలుంటే తన దృష్టిటి తేవాలన్నారు. అంనతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పథకాలు కేవలం కొంతమందికే అందుతుండేవని జగనన్న ప్రభుత్వంలో అలా కాకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎంపిపి దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, వైస్ ఎంపిపి రాగాల వెంకటరమణ, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, కాలురి ప్రసాద్, మన్నె కుమార్‌బాబు, ఎంపిడిఓ వాసుదేవగుప్తా, హౌసింగ్ ఎఈ సుంకిరెడ్డి, పిఆర్ఎఈ వెంకటయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొలిచేవారికి కొంగుబంగారంగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ

- అంగరంగ వైభవంగా లక్ష్మమ్మ అవ్వ జాతర

ఆలూరు రూరల్,మే 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని మూసానపల్లి గ్రామంలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతుందని సర్పంచ్ బి పార్వతి,వైసిపి నాయకులు బి సోమలింగప్పలు అన్నారు. బుధవారం మూసానపల్లి గ్రామంలో శ్రీ మహాయోగి లక్ష్మమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం లక్ష్మమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహామంగళారతిని ఇచ్చారు. గ్రామంలో అందరు సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ పార్వతి లక్ష్మమ్మ అవ్వను వేడుకున్నారు. వర్షాలు బాగా పండి రైతులు బాగుండాలని కోరుకున్నారు. సాయంత్రం అశేష భక్తజన మద్య లక్ష్మమ్మ అవ్వ రథాన్ని లాగారు. లక్ష్మమ్మ అవ్వ జాతర సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు,బంధువులతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పూజల్లో గ్రామస్తులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పేదవారి ఆరోగ్యానికి అండగా నిలిచిన సిఎం జగన్ - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

పత్తికొండ,మే 10,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవారి ఆరోగ్యానికి,జీవితాలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం సిఎం రిలీవ్ ఫండ్ ద్వారా నలుగురు లబ్దిదారులకు రూ.10లక్షలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని రోగాలకు సిఎం సహాయ నిధి నుండి సహాయం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండ అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. సిఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్దిదారులకు సిఎం సహాయనిధి నుండి ఆర్థిక భరోసాని కల్పిస్తున్నాడన్నారు. నియోజకవర్గ పరిధిలో జి ఎర్రగుడి గ్రామానికి చెందిన షర్పున్ బి రూ.6లక్షలు,విద్యుత్ షాక్‌తో మూడేళ్ల క్రితం మృతిచెందిన వైసిపి నాయకులు సుగాలి రంగడు నాయక్‌కి రూ.2లక్షలు,వివిధ కారాణాలతో మృతిచెందిన సూదేపల్లె లొడ్డ రాజ్‌కుమార్ రూ.1లక్ష,బోగోలు రాజేష్‌కు రూ.1లక్ష మొత్తం రూ.10లక్షలు పంపిణీ చేశారు. చెక్కును అందుకున్న లబ్దిదారులు సిఎం జగన్,ఎమ్మెల్యే శ్రీదేవమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మర్రి శ్రీదేవి సేవలు మరువలేని

డోన్,మే10,ప్రభాతవార్త : ఏపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ మర్రిగోవిందరాజ్ సతీమణి మర్రిశ్రీదేవమ్మ సేవలు మరువులేనివని లబ్దిదారులు అంటున్నారు.ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధానకార్యదర్శి మర్రిరాఘవయ్య ఇంటికి కోడలుగా వచ్చిన ఆమె భర్త మర్రిగోవిందరాజ్‌కు వెన్నంటే ఉండి సహకారం అందించారు.సేవాకార్యక్రమాలైతే నేమి,పార్టీ కార్యాకలాపాలలో,అధికారులు,ప్రజాప్రతినిధుల సమావేశాలలో భర్తకు సలహాలు,సూచనలు చేసేవారు.ఆమె మే1,2023న అనారోగ్యంతో బాధపడుతూ హైదరబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో కోలుకోలేక మరణించారు.పట్టణ ప్రజలకు తమదైన శైలిలో సేవలందించి మామ మర్రిరాఘవయ్యకు తగ్గ కోడలు అనిపించుకొని అందరి మన్ననలు పొందింది.ఆమె ఇలా హఠాన్మరణం చెందడంతో మర్రిగోవిందరాజ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఆయన ఆమెతో కలిసి రాజకీయంగా ప్రజాప్రతినిధులను,పారిశ్రామికవేత్తలను కలిసేవారు.రాష్ట్ర మాజీ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ దంపతులతో,కర్ణాటక ముఖ్యమంత్రి కుటుంబసభ్యులతో సిఎం నివాసంలో మర్రిగోవిందరాజ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.గతంలో సినీనటులు మెగాస్టార్ చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీలో చేరి డోన్ నియోజకవర్గం నుంచి మర్రిగోవిందరాజ్ ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన సమయంలో భర్తకు మర్రిశ్రీదేవమ్మ సహకారం అందించారు.అనంతరం రాష్ట్రంలో మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గనరాజేం ద్రనాథ్‌రెడ్డితో ఉన్న సన్నిహిత సంబంధాలతో పలుమార్లు మ ంత్రి మర్రిగోవిందరాజ్ ఇంటికి వచ్చి పార్టీ అభివృద్ధిపై చర్చించారు.మంత్రి బుగ్గన గెలుపుకు సైతం మర్రి కుటుంబసభ్యులు కష్టపడి పనిచేశారు.ఆ కుటుంబం చేసిన సేవలను గుర్తించి మంత్రి బుగ్గన సహకారంతో ఏపిఐఐసి రాష్ట్ర డైరెక ్టర్ పదవి మర్రిగోవిందరాజ్‌కు వరించింది.ఇలా రాష్ట్రంలోని ప్రముఖులందరిని కలిసి ఆమె భర్తకు చేదోడువాదోడుగా ఉండేవారు.పట్టణంలోని పలువురు మర్రిగోవిందరాజ్‌ను కలిసి మర్రిశ్రీదేవమ్మ లేని లోటు తీర్చలేనిదని ఆ భగవంతుడు మీకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆమె తమకు అన్నం పెట్టి ఆదుకుందని కొందరు, సహాయం చేసిందని మరికొందరు ఇలా చాలా మంది ఆమె మరణించిన తర్వాత గుర్తుచేసుకుంటు ఉంటే ఇలా ఎంత మందికి తను సహాయం చేసిందో అర్థం చేసుకోవచ్చు.పెద్దలు ఊరికే చెప్పలేదు.నీవు చేసిన మంచి చెడు నీ వెంట వస్తుందని.ఆమె చేసిన సహాయసహకారాలు ఆమె ఈ లోకాన్ని వదిలి వెళ్లిన ప్రజలచే కీర్తించబడుతున్నాయి.

మెడికల్ రీయింబర్స్‌మెంటు గడువును వచ్చే ఏడాది మార్చి 31కి పెంపు

నంద్యాల విద్య, మే 10, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మెడికల్ రీయింబర్స్‌మెంటు పథకం గడువు ఈఏడాది మార్చితో ముగిసింది. దీంతో బుధవారం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎంటి కృష్ణబాబు బుధవారం జిఓ ఆర్టీ నం.341ని జారీచేశారు. ఈమేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మెడికల్ రీయింబర్స్‌మెంటు పథకం కింద 01-04-2023 నుంచి 31-03-2024 వరకు తేదిని గడువును పొడిగించారు. రీయింబర్స్‌మెంటు పథకం ఎపీఐఎంఎ రూల్స్ 1972 ప్రకారం ఈ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

అక్షరాస్యత పెంపుకు కృషి: డిఈవో రంగారెడ్డి..

- సచివాలయాలను తనిఖీ చేసిన డిఈవో..

కోసిగి, మే 10, ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తీర్ణత శాతం పెంపుదలకు కృషి చేస్తామని, అలాగే కోసిగి మండలంలో అక్షరాస్యత పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి డాక్టర్ రంగారెడ్డి అన్నారు.. కోసిగి మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన డీఈవో రంగారెడ్డి బుధవారం కోసిగిలోని పలు సచివాలయాలు, ఏపి మోడల్ పాఠశాలను తనిఖీ చేసారు..ఈ సందర్భంగా కోసిగి మండలంలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం బాగా పడిపోయిందని, అక్షరాస్యత కూడా తగ్గుతోందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు డీఈవో సమాధానం ఇచ్చారు.. కోసిగిలో ఉత్తీర్ణత శాతం తగ్గిపోవడం జరిగిందని, అయితే మండలంపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధ్యాయుల సేవలను విస్తరించి సకాలంలో విధులకు హాజరు అయ్యేలా చూస్తామన్నారు.. ముఖ్యంగా జిల్లాలో అన్ని పాఠశాలలో విద్యాబోధనపై ప్రత్యేక చర్యలు తీసుకుని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈవోలను నియమించడం జరుగుతుందన్నారు.. ఇక ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పలు సచివాలయాలను తనిఖీ చేసారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించేందుకు సచివాలయ ఉద్యోగులు శ్రద్ధ కనపరచాలన్నారు.. ముఖ్యంగా జగనన్న కాలనీలలో ఏర్పాటు చేస్తున్న సదుపాయాలపై ఉద్యోగులు దృష్టి సారించి సకాలంలో పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు.. ప్రజల నుండి సమస్యలను తీసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు.. సచివాలయానికి ఎవరొచ్చినా వారికి సరైన సమాధానం ఇచ్చి వారికి అవసరమైన పనులు చేసి పెట్టాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉర్దు జిల్లా ఉప విద్యాధికారి ఆలం బాష, కోసిగి మండల విద్యాధికారి మొయినుద్దీన్, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ 2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- పరీక్షకు 4,439 మంది విద్యార్థులు హాజరు

నంద్యాల విద్య, మే 10, ప్రభాతవార్త: పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశం కొరకు 2023-24 సంవత ్సరంలో చేరేందుకు నంద్యాల జిల్లాలో పాలిసెట్ ప్రవేశపరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు పాలిసెట్ కన్వీనర్, ప్రిన్సిపాల్ విఎస్‌వి సిహెచ్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. నంద్యాలలోని 12 పరీక్ష కేంద్రాల్లో 4,439 మందికి గాను 4,029 మంది విద్యార్థులు, బేతంచెర్ల రెండు పరీక్ష కేంద్రాల్లో 460కి గాను 410 మంది హాజరయ్యారు. పరీక్షకు హాజరుకాని వారు 461 మంది విద్యార్థులున్నారు. శ్రీశైలంలో 1 పరీక్ష కేంద్రంలో 117 మందికి గాను, 108 మంది విద్యార్థులు హాజరయినట్లు తెలిపారు. మునుపెన్నడు లేనివిధంగా రాష్ట్రం మొత్తం మీద 1,60.000 మంది ధరఖాస్తు చేసుకున్నారు. విద్యార్థుల్లో రోజు రోజుకు పాలిటెక్నిక్ పట్ల అవగాహన, అదరణ పెరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ పట్ల విద్యార్థుల్లో అసక్తి పెరిగే విధంగా డైరెక్టరు సి నాగరాణి చేసిన కృషి ఎంతో ఉందన్నారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు గంట ముందుగానే చేరుకున్నారు. కొన్ని కేంద్రాల్లో విద్యార్థులు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారన్న అరోపణల వినిపించాయి. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో పాలిసెట్ ప్రతినిధులు డా.గొట్టిముక్కల సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు

ఆదోనిటౌన్, మే10, ప్రభాతవార్త ; ఆదోని సెబ్ స్టేషన్ పరిధిలోని సింగరాజుమలేకొండల్లోని నాటుసారా స్థావరంపై బుధవారం సెబ్ సీఐ హరిక్రిష్ణ, ఎస్‌లై శివప్రసాద్, మధుసూదన్‌లు, పీసీలు రోహిన్, సుధాకర్ దాడులు చేశారు. నాటుసారా తయారీ కోసం సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లం ఊట, 10 లీటర్ల సారాయిని గుర్తించి బె